● (మ్యాజెర్స్ కథల పోటీలో 150/- బహుమతి పొందిన కథ)

# ఆడపిల్లనే కంటాను...



యస్.కె.నాగేశ్వరరావు

**ఆమె తీసుకున్న నిర్ణయం ఆ కొబ్బరి చెక్కల వంశాన్ని కుదిపి పారేసింది!**

**"నీకేమీ పిచ్చిపట్టలేదు కదా! తెలిసే తీసుకున్నావా ఈ నిర్ణయం?"**

**వసంతను రెండు చేతుల్తో పట్టుకొని కుదుపుతూ గద్దించేడు రవీంద్ర.**

**"చాలా చిన్న విషయం ఇది. దీనిక్కూడా ఇంత మంకు పట్టుదలెందుకు?" అన్నాడతను.**

ఆ ఇంట్లోవాళ్ళంతా అదో వింత దృశ్యంలా చూస్తున్నారు!

రవీంద్ర తల్లి కోడలిపై నిప్పులు కురిపించే కళ్ళతోనూ, వసంత మామగారు దానికి ఆజ్యం పోస్తూనూ చూస్తున్నారు.

"అయ్యో.. అయ్యో.. ఈ ఇంటి కోడలివి నువ్వు! అసలీ ఇంటి గురించిగానీ, ఈ ఇంట్లోవాళ్ళ వంశ చరిత్ర గురించిగానీ తెలిసే మాట్లాడుతున్నావా? కోనసీమ మొత్తంకి కొబ్బరి చెక్కల వంశంగా పేరుపడ్డ వంశం ఇది. ఈ ఇంటి కోడలివయ్యి ఈ గడప తొక్కడమే నీ అదృష్టం. ఇహ నువ్వు మగపిల్లలిద్దర్ని కని వంశ ప్రతిష్ట నెలబెట్టాలిగానీ.. తగుదునమ్మా అంటూ ఆడపిల్లను కంటానంటావా?..."

తల్లి గొంతు పెరగడంతో తను కాస్త ఆ సీన్ నుండి తప్పుకున్నాడు రవీంద్ర.

వసంతను తల్లి దార్లో పెడుతుందని తెలుసు.

ఆ ఇంట్లో రవీంద్ర కడపటివాడు.

అతనికి ముందు అన్నయ్య.

అతనికీ ఇద్దరే మగపిల్లలు పుట్టారు!

అలా అనేకంటే అతని తల్లే అలా చేసిందంటే బావుంటుంది.

ముందు పిల్లాడికీ తర్వాత పిల్లాడికీ మధ్య పుట్టాల్సిన ఆడపిల్లని పుట్టీపుట్టక ముందే మంత్రసాని సహాయంతో అంతం చేసేసింది.

తమ వంశంలో అటు ఏడు తరాలూ ఇటు ఏడు తరాలూ అంతా ఇద్దరేసి మగపిల్లల్ని మాత్రమే కనాలనీ, అలా అయితేనే కొబ్బరి చెక్కల వంశ గౌరవం నిలుస్తుందనీ నమ్మకం.

చూడ్డానికీ, వినడానికీ ఇదో వింత విషయం అనిపించినా ఇది ఆ ఇంట జరుగుతున్న తరతరాల సత్యం.

** ** **

ఉదయం వసంతను ఆస్పత్రికి తీసుకువెళ్ళినప్పటి నుండీ ఆమె ప్రవర్తనలో మార్పును గ్రహిస్తున్నాడు అతను.

అన్నీ తెలిసి కూడా ఎందుకిలా మూర్ఖంగా ప్రవర్తిస్తోంది?

స్కానింగ్‌లో లోపల వున్నది ఆడ శిశువని డాక్టరు చెప్పింది.

ఎబార్షన్ చేయించుకోమని అతను సలహా ఇస్తే వసంత అందుకు తిరస్కరించింది.

ఎంత ధైర్యం?

వాళ్ళు ఆస్పత్రి నుండి ఇంటికి రాగానే రవీంద్ర తల్లి అడిగింది.

"మగపిల్లాడే కదూ?" అని.

కాదని చెప్పాడు అతను.

"అలాంటప్పుడు దీన్ని ఇంటికెందుకు తెచ్చావు? అక్కడే చేర్పించి, అదేదో జరిపించేయక పోయావా?"

అలా అంటున్నప్పుడు కోడలు తనవైపు విసిరిన చూపుల్ని తప్పించుకోలేకపోయిందామె.

అవి చాలా వాడిగా వున్నాయి.

"ఆడదానివై వుండీ, ఆడపిల్లను భ్రూణహత్య చేయిస్తావా?" అన్నట్లున్నాయి. ఆమె ఈసారి తన దృష్టిని కొడుకువైపు సారించింది.

"నీకయినా బుద్ధుండాలిగా. దాని మెడలు వొంచలేక పోయావూ?" చాలా ఛీత్కారంగా అందామె.

"చాలా ప్రయత్నించాను. నా మాట వినడం లేదు." అని మాత్రమే అన్నాడు రవీంద్ర.

"అలాగా! ఎలా వినదో నేనూ చూస్తాను."

అంటూ తమ వంశచరిత్ర విప్పిందామె.

** ** **

"చూశావా? నీ నిర్ణయం ఎంత గొడవకు దారితీసిందో.. రేపు వెళ్దాం. నా మాట విని అందుకు ఒప్పుకో.. ప్లీజ్!" భార్యపట్ల ఏ మూలనో వున్న ప్రేమ అతన్ని అర్థింప జేసింది.

ముఖాన్ని మోకాళ్ళ మధ్య పెట్టుకొని వున్న ఆమె భర్త మాటలకు తలెత్తింది. ఆమెకు మహిమలే వుంటే, తలెత్తి అలా ఆమె చూసిన చూపులకు భర్తేకాదు.. ఆ ఇంటిల్లిపాదీ ఏమయ్యేవారో.. ఏమో!

"ఏంటాచూపు! ఇంకా నీ మొండి పట్టుదల మానకుంటే అమ్మ తాననుకున్నది చేసి తీరు తుంది!"

చివర్న అతను జాగ్రత్త అనలేదు గానీ, ఆ హెచ్చరిక ధ్వనించడం వసంత గమనించింది.

"ఏమిటండీ మీ బెదిరింపు. మీరు నన్ను కొయ్యండి, చంపండి.. నా నిర్ణయం మాత్రం మారదు. నేను ఆడపిల్లనే కంటాను. ఎన్నో తరాలుగా మీరు 'ఆడపిల్ల' జన్మపట్ల రాక్షసత్వంతో చేసిన ఎన్నో ఘాతుక చర్యలను ఎదుర్కోవడం కోసమైనా కంటాను. ఆ..! మీకు తెలీదండీ! ఆడపిల్ల విలువ. మీకూ తోబుట్టువు లుంటే ఆ విలువ గ్రహించేవారు. హు.. ఆ భాగ్యం కూడా మీకు లేకుండా చేసారు మీవాళ్ళంతా. అవును కదూ!

మీకు జన్మనిచ్చిన తల్లి.. మీ

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

కోసం ఈ ఇంటి చాకిరీ చేస్తూ మీలోని వేడికి కరుగుతూ, చల్లదనానికి ఘనీభవిస్తూ కష్టసుఖాల్లో తోడునీడగా వుండే ఈ ఇల్లాలు.. మేము ఆడవాళ్ళము కాదూ? ఎందుకండీ ఆడపిల్లపట్ల ఇంత కాఠిన్యం.. వివక్షానూ!..''

అప్పుడే వచ్చారక్కడికి రవీంద్ర తల్లీ తండ్రీనూ.

''ఏమిరా! నీ పెళ్ళాం రాడికల్‌లా మాట్లాడుతుందీ! అందుకే చెప్పాను చదువుకున్న దాన్ని పెళ్ళాడకురా అని. ప్రేమించాను అని దీన్ని చేసుకొని ఈ కొంప ముంచావు.''

రవీంద్ర తండ్రి ఎగిరిపడ్డాడు.

''ఇది మన కొంప ముంచడమేమిటండీ! దాని ముఖం. ఒరేయ్! అదెలాగూ నీ మాట వినదని మంత్రసానిని రమ్మని కబురు పంపాను. అది రాగానే చేయాల్సింది చేస్తుంది. దీని తిక్క కుదురుతుంది. ఈలోపు నీ పెళ్ళాం కాస్త కాలు జాడించకుండా చూడు. ఊ.. మీరు పదండి..'' చెప్పి, భర్తతో పాటు అక్కడ్నుంచి కదిలిందామె.

రవీంద్రమీద ప్రేమతో ఆ ఇంట్లో అడుగుపెట్టినప్పుడు తెలిసిన నిజాలకంటే తన కళ్ళముందు జరుగుతున్న వాస్తవం వసంతను కంపింపజేసింది.

వీళ్ళు మనుషులేనా?

'కాదు.. రాక్షసులు.. అంతకంటే ఎక్కువ కూడా.

తల్లిదండ్రులు వెళ్ళిపోవడంతో.. 'నీ ఖర్మ నీ చావు నువ్వు చావు' అనుకుంటూ రవీంద్రా అక్కడ్నుంచి జారుకున్నాడు.

ఆ గదిలో ఒంటరిగా వసంత బిక్కుబిక్కుమంటూ వుంది.

ఆమె కడుపులో ఆడశిశువు మృతశిశువు కావడానికి ముందు మరణ ముహూర్తం కోసం ఎదురు చూస్తోంది.

మగ అహంకారంతో కొబ్బరి చెక్కల వంశం నిలబడడానికి ఆ ఇంట్లో ఎప్పటిలా జరిగే క్రతువు కోసం అందరూ కాచుకు కూర్చున్నారు.

ఎక్కడో అద్భుతం జరిగి తనను ఎవరన్నా రక్షిస్తే బావుణ్ణని బేలగా అనుకోలేదు వసంత. తన కడుపులో ఇంకా ఆకారంలో పూర్తి స్థాయికి కూడా చేరని శిశువుపై ఆపేక్షా ఆమెలో చావలేదు.

స్థిరమైన నిర్ణయం ఆమె తీసుకుంది.

అక్కడ్నుంచి వంట గదిలోకి నడిచింది.

కిరోసిన్ డబ్బా ఆమెను చిరునవ్వుతో ఆహ్వానించితే, ఆనందంగా.. గుండె నిబ్బరంతో దాన్నందుకొని వంటి నిండా గుమ్మరించుకొంది.

ఖాళీ డబ్బాను నేలపైకి విసిరికొట్టి, అగ్గిపెట్టెను చేతిలోకి తీసుకుంది.

ఒక్కసారిగా కిరోసిన్ వాసన అన్ని గదుల్లోకీ వ్యాపించడంతో అంతా బయటకు వచ్చారు.

అందరి కళ్ళల్లో ఆశ్చర్యం.. భయం..!?

''నేను బయటకు వెళ్తున్నాను, ఎందుకో తెలుసా? ఆడపిల్లను కనడానికి. నన్ను ఆప ప్రయత్నించారో.. ఇదిగో ఈ అగ్గిపుల్లతో అంటించుకుంటాను. ఇది మీరే కట్నం ఆశించి చేశారని చెబుతాను.''

నడుస్తూనే ఆమె చెబుతోంది. నిలువు గుడ్లేసుకొని నిలబడిపోయారంతా.

ఆడపిల్లను కనడానికి ఆ ఆడపిల్ల గడప దాటుతుంటే ఆ అమ్మ కడుపులోని ఆడ శిశువు ఆనందంగా నవ్వుకుంది! అమ్మ ప్రేమంటే ఇదే కదాని!!


# తెల్ల మచ్చలకు చికిత్స



సంవత్సరముల తరబడి పరిశోధించి పరిశ్రమించి తెల్ల మచ్చల చికిత్స కొరకు అద్వితీయమైన మందును కొనుక్కొనడమైనది. ఇది చాలా చురుకైన మందు, చికిత్స మొదలు పెట్టిన వెంటనే మచ్చల యొక్క రంగులో మార్పు కనిపించును తెల్ల మచ్చల కారణభూతములైన రోగక్రిములను నివారించి, శరీరపు రంగులో కలిపి వేయ్యును. ఒక వేళ మీరు అన్నిచోట్ల, చికిత్సపొంది నిరాశ నిస్స్పృహ చెందినట్లైతే ఒక సారి మా మందును, పరీక్షించి చూడవలెను, ఎక్కడ ఉన్నవి. వాటి రంగు, వాటి పరిమాణము మరియు పూర్తి వివరములు వ్రాసి సలహా లేదా చికిత్స కొరకు వ్రాయుండి.

**SHYAM AYURVED BHAVAN (V.W)**
**P.O. Katri Sarai (Gaya) PIN : 805 105**

# తెల్ల వెంట్రుకలు మరియు వెంట్రుకలు రాలిపోవుట

జుట్టును డై చెయ్యనవసరం లేదు మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్ల వెంట్రుకలు మామూలు నలుపు రంగులోనికి మారి స్థిరంగా నిలుస్తాయి. జుట్టు రాలిపోకుండా కాపాడి జుట్టు రాలిన ప్రదేశాన కొత్త జుట్టు వస్తుంది. ఇది మెదడును చల్ల పరుస్తుంది, ఒక కోర్సులో 3 ఫైల్స్ ధరరూ60/-పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం.

**SHYAM AYURVED BHAVAN (V.T)**
**P.O. Katri Sarai (Gaya) PIN : 805 105**

# దాంపత్య జీవితాన్ని ఆనందించండి

బాల్యంలో చేసిన పొరపాట్ల వలనగాని దుస్సాంగత్యం వలనగాని దాంపత్య జీవిత ములో ఆనందంలేని యెడల, జీవితము దు:ఖమయమైనిరాశ చెందిన వారికి, శరీర ములో గుప్తరోగములు జీర్ణించిన వారికి గాని, మూత్రంలో ఇంద్రియము వస్తున్న యెడల కలలో స్ఖలనము జరుగుచున్న యెడల గాని, శీఘ్రస్ఖలనము నరముల బలహీనత శిశ్నము యొక్క వంకర నపుంసకత్వము వలన మీరు బాధ పడుచున్న యెడల, ఇంద్రియములో శుక్రకణములు లేకుండినగాని, స్త్రీల కుసుమ వ్యాధుల వలన బిడ్డలు పుట్టకుండినఈ రోజే మీ పూర్తి వివరములు వ్రాసి నిజమైన ఉచిత చికిత్స కొరకు వ్రాయండి

**General Treatment Rs 175 Necessary Treatment Rs 375/- Special Treatment Rs 675/-**

*Ask for FREE booklet "Jauban-Sanjiban"*

**SHYAM AYURVED BHAVAN (V.G.)**
**P.O. KATRI SARAI (GAYA)**